# రైతు భరోసా డబ్బుల కోసం ఎదురు చూపులు



**భీమిని, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** రైతు భరోసా ఆర్థిక సాయం ఎప్పుడు ప్రభుత్వం నిధులు విడుదల అవుతాయోనని, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం అయినా గత రబీ సీజన్కు సంబంధించిన రైతు భరోసా పూర్తిస్థాయిలో రైతులకు అందలేదు. రైతు భరోసా సాయాన్ని విడతలుగా అందజేస్తామని ప్రభుత్వం చెబుతూ వచ్చినా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో అందజేయలేదు. గతేడాది వానాకాలం సీజన్లో రైతు భరోసా ఆర్థిక సహాయం కోసం రైతులు ఎదురుచూసినా ప్రభుత్వం నుంచి రూపాయి రాలేదు. రబీ సీజన్లో కూడా పరిమితి లేకుండా అందరికీ రైతు భరోసా సాయం అందిస్తామని ప్రచారం చేసుకున్నప్పటికీ అందరికీ ఇప్పటివరకు సాయం అందలేదని రైతులు వాపోతున్నారు. రబీ సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేశారు. ప్రభుత్వం నుంచి రైతు భరోసా సాయం అందగానే అప్పులు తీర్చుతామని మాట ఇచ్చి పెట్టుబడులకు డబ్బు తెచ్చుకున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లేక పోవడం రైతాంగాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. సాగు పెట్టుబడులు లేక డీలా వానాకాలం సీజన్ ప్రారంభం అయినా చేతి లో చిల్లి గవ్వ కూడా లేకపోవడం, అప్పులు తెచ్చిన వారికి తిరిగి అప్పులు చెల్లించక పోవడంతో తాజాగా అప్పు పుట్టని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. రుణమాఫీ అందరి రైతులకు జరగకపోవడం తో బ్యాంకుల నుంచి కూడా అప్పు పుట్టని పరిస్థితి నెలకొందంటున్నారు. రబీ సీజన్కు సంబంధించిన రైతు భరోసా ఆర్థిక సాయం మండలంలో సగం మందికి మాత్రమే అందినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

# జైల్‌లో ఉన్న హిందూ బంధువులను కలిసిన: ఎంపీ, భాజపా నాయకులు



**కాగజ్నగర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పరిసర ప్రాంతాల్లో ఇటీవల వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న గోరవాణాను అడ్డుకున్న కాగజ్నగర్ పట్టణానికి చెందిన హిందూ బంధువులు శివ గౌడ్, అరుణ్ లోయ, సమీర్ గుప్తా, లాయర్ విజయ్ కుమార్, తదితర కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి ఆదిలాబాద్ జైల్‌లో పెట్టగా శనివారం రోజు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్, కాగజ్ నగర్ పట్టణ బిజెపి అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్, కొత్తపల్లి శ్రీనివాస్, కొంగ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ములాఖాత్‌లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూగజీవాల అక్రమ రవాణాను ప్రోత్సహించే సంబంధిత అధికారులకు పెద్దఎత్తున ముడుపులు చెల్లిస్తూ తమ ఆక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. హిందూ బంధువులకు ఎలాంటి చట్టప్రకారమైన ముందస్తు హెచ్చరికలు లేకుండానే అరెస్టు చేయడం అన్యాయమని, అధికారుల ఆదాయానికి అడ్డం వస్తున్నారు. అనేనేపం తోనే మా హిందూ బంధువులను అరెస్టు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దెబ్బటి శ్రీనివాస్, కార్తీక్, అడ్వకేట్ వేణు, అంగల సంతోష్, రాజు లోడెల్లి, శివ గుప్త, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డీజీఎం పర్సనల్ అరవింద రావు

**శ్రీరాంపూర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో డీజీఎం పర్సనల్ గా పని చేసి బదిలీపై ఆర్ జి 2 ఏరియాకు వెళుతున్న అరవింద రావు ను



శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో గత 5 సంవత్సరాలుగా పనిచేసి తనదైన ముద్ర వేసిన అరవింద రావు అభినందనీయులని ఆర్ జి 2 ఏరియాలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. అలాగే శనివారం ఆర్ జి 2 ఏరియా నుండి శ్రీరాంపూర్ ఏరియా బదిలీపై వచ్చిన డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించడం. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, అధికారుల



సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, డీజీఎం ఐఈడి రాజన్న, డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్, ఏరియా రక్షణాధికారి అజయ్ కుమార్, ఏరియా సర్వే అధికారి నర్సింగరావు, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించండి - ప్రిన్సిపల్ శ్రీదేవి

**కాగజ్నగర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** డా బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కాగజ్‌నగర్‌లో అడ్మిషన్ తీసుకున్న డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్-2, రెండవ సం. సెమిస్టర్-4, మూడవ సం. సెమిస్టర్-6 విద్యార్థులకు జూన్, జూలై మాసాలలో జరగబోయే సెమిస్టర్-2, సెమిస్టర్-4, సెమిస్టర్-6 పరీక్ష రుసుమును 500/- అపరాధ రుసుము తో 16-6-25 వరకు చెల్లించవచ్చని ట్యూషన్ ఫీజు చెల్లించిన విద్యార్థులు మాత్రమే పరీక్ష ఫీజు చెల్లించడానికి అర్హత కలిగి ఉంటారని, సైన్స్ విద్యార్థులు అదనంగా ప్రాక్టికల్ ఫీజు చెల్లించాలని, ఈ మేరకు యూనివర్సిటీ నోటిఫికేషన్ జారీ చేసింది అని కళాశాల ప్రిన్సిపాల్ కే. శ్రీదేవి, కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ తెలియ చేసారు. ఇతర వివరాలకు సెల్ నంబర్లు 9494314314, 9160144943, 9866398678 లను సంప్రదించాలని సూచించారు.

## అభయ హస్తం డబ్బులు తిరిగి ఇచ్చేది ఎప్పుడు...?

**భీమిని, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణలో డ్వాక్రా మహిళలకు అభయ హస్తం నిధులు వాపస్ ఇవ్వాలని గత ప్రభుత్వం... ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది తెలిసిందే రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు పొదుపచేసుకున్న అభయ హస్తం నిధులను ఆ మహిళలకు తిరిగి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం కార్యరూపం దాల్చటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో అభయ హస్తం కింద రూ.500 కంట్రిబ్యూటరీ పెన్షన్ కోసం ఈ పొదుపు చెయటం జరిగింది. అయితే, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక, ఆసరా పథకం కింద మొదట్లో వెయ్యి రూపాయలు, ఇప్పుడు తర్వాత రూ.2016 మొత్తాన్ని పెన్షన్ వచ్చినది. అప్పటి కంటే ఇప్పుడు అధిక మొత్తంలో పెన్షన్ వస్తున్నందున మహిళలు సైతం అభయ హస్తం డబ్బులు తమవి తమకు కావాలని అడిగి నట్లు సమాచారం, ఇక, పొదుపు మహిళల కోరిక మేరకు ఆ నిధులను వారికి తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది సర్కార్. ఈ నిధులు సంబంధిత పేదరిక నిర్మూలన సంస్థ వద్దే ఉన్నాయి. త్వరలోనే డ్వాక్రా మహిళల ఖాతాల్లో ఆ సొమ్మును జమ చేయనున్నారు. గత ప్రభుత్వం... కొందరికి చేసినట్లు సమాచారం...ఇది యిలా ఉంటే మండలం లోని అప్పుడు డబ్బులు కట్టిన మహిళలు ...డబ్బులుఇవ్వలని వారు కోరుతున్నారు.

### అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు, కల్వర్టులు

## అవస్థలు పడుతున్నా ప్రజలు

**భీమిని, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** భీమిని మండల పరిధిలోని పలు అంతర్గత రోడ్లు కల్వర్టులు అధ్వానంగా మారాయి. గుంతలమయమై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వడాల-తెనుగుపల్లె చిన్నగుడిపేట్ రోడ్డు గుంటల మయమైంది. ద్విచక్ర వాహన దారులు బురదనీటిలో పడి గాయాల పాలవుతున్నారు. వడాల భీమిని మధ్య కాల్వర్టులు ప్రమాదకరంగా మారాయి.



రహదారులు అధ్వాన్నస్థితికి చేరుకుని ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుగ్రామాలకు వెళ్లి అంతర్గతరోడ్లు బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం జాయింట్ సెక్రటరీ నియామకం

**కాగజ్నగర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కమిటీ తరఫున సిర్పూర్ నియోజకవర్గానికి జాయింట్ సెక్రటరీగా కస్తూరి అఖిలేష్‌ను నియమించారు. ఈనియామక పత్రాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆయనకు శనివారం అందజేశారు ఈసందర్భంగా అఖిలేష్ మాట్లాడుతూ నన్ను గుర్తించి నాకు ఈ పదవిని అందించినందుకు చాలా ఆనందంగా ఉంది గతంలో కూడా నేను ప్రజలకు అందుబాటులో ఉంటూ చాలా సేవ కార్యక్రమాలల్లో



పాల్గొనేవాడిని అని ఆసేవకు గుర్తింపుగా నాకు ఈనియామక గౌరవం దక్కిందని ఇకముందు కూడా యూనియన్ నిబంధనలు పాటిస్తూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజలకు ఉపయోగడే దిశగా నేను నడుస్తూ పని చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాస్ నాగేష్, కాగజ్ నగర్ మండల ఉపాధ్యక్షులు పోలోజీ సంతోష్ కుమార్, జాయింట్ సెక్రటరీ దుర్గం సంతోష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం సంతోష్,యువకులు మద్దెల సురేష్, సల్పాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మనం ఇచ్చే రక్తం వేరొకరికి జీవితం

**నస్పూర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** మనం ఇచ్చే రక్తం వేరొకరికి జీవితం అని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎంసీ నెంబర్ సుంచు శంకర్ వర్మ అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా,





ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల గవర్నమెంట్ హాస్పిటల్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ అధికారి ఆధ్వర్యంలో శంకర్‌వర్మను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేను ఇప్పటివరకు 13 సార్లు రక్తదానం చేశానని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తలసిమ్యా, సికిల్ సేల్ వ్యాధిగ్రస్తుల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, రోడ్డు ప్రమాదాల్లో యాక్సిడెంట్లు అయిన వారందరికీ ఉపయోగపడిందని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

**రెబ్బెన, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ గా పని చేసి రామగుండం ఒకటవ ఏరియాకు బదిలీపై వెళ్తున్న పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతిని బెల్లంపల్లి ఏరియా అధికారులు శనివారం సన్మానించారు. ఏరియాలో ఆయన సేవలను వక్తలు కొనియాడారు. శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జనరల్ మేనేజర్ ఎం నరేందర్, ఏరియా ఇంజినీర్ రామనాథం, డీజీఎం(ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహరా,డీజీఎం (వర్క్ షాప్) కృష్ణ మూర్తి, డీజీఎం (స్టోర్స్) శ్రీనివాసరావు, డీజీఎం (సివిల్), ఫైనాన్స్ మేనేజర్ ఎం రవికుమార్, అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పనులు జోరందుకున్నాయి

**మామడ జూన్ 14 సూర్య మేజర్:** మామడలో జోరుగా వ్యవసాయ పనులు మామడ, కమల్ కోట, అంత పెట్తో పాటు పలు గ్రామాల్లో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు భూమి మెత్తబడింది. దీంతో రైతులు దుక్కులు ప్రారంభించి విత్తనాలు చల్లుతున్నారు.



